




# కరపత్రం

SINCE 2014

శనివారం డిసెంబర్ 27 2025 | సంపుటి : 2 | సంచిక : 83 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




### సాహస బాలలకు
## బాల పురస్కార్ అవార్డులు
### అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,డిసెంబర్ 26
న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం అమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది.



## మన్మోహన్ సింగ్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,డిసెంబర్ 26
మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సిఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.

## ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..
### కనీవినీ ఎరుగని రీతిలో
## సమ్మక్క సారలమ్మ మహా జాతర









- » శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం
- » మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- » ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- » ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- » సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- » పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..
- » 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..
- » అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు,డిసెంబర్ 26 :**
ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో..

మిగతాది 2లో



### రేవంత్ మెరిట్ కోటా సిఎం
## కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి

- ♦ కెసిఆర్ పిట్టకథలు చెప్పి రాష్ట్రాన్ని దోచాడు
- ♦ కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు
- కెటిఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి
- ♦ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్,డిసెంబర్ 26 :**
రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయితే... నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

మిగతాద్ది 2 లో



### రాజకీయ ముసుగులో
## రౌడీయిజం సహించం

- » రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా
- » ఇలాంటి దుర్మార్గాలను సహించబోం
- » జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు

**తిరుపతి,డిసెంబర్ 26 :**
హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు.

మిగతాద్ది 2 లో



2 లో

## బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్

- » గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు
- » కెఇఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది
- » మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా

**మెదక్,డిసెంబర్ 26 :**
బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి..

### 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
#### సిఎం రేవంత్‌కు ఆర్. కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్,డిసెంబర్ 26 :**
రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.



2 లో




### మా అయ్య మొగోడు..
## తెలంగాణ తెచ్చిన మొనగాడు

- » మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటా
- » రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- » దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- » ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- » ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- » బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- » సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్

2 లో

**హైదరాబాద్,డిసెంబర్ 26 :**
కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

- » ప్రేమించి పెళ్లి చేసుకున్నా..నిత్యం అనుమానమే
- » పెట్రోల్ పోసి భార్యకు నిప్పటించిన దుర్మార్గుడు



02

**హైదరాబాద్,డిసెంబర్ 26:**
హైదరాబాద్ నగరంలోని నల్లకుంటలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అనుమానంతో ఓ కిరాతకుడు దారుణంగా హత్య చేశాడు. అది కూడా పిల్లల ముందే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడిక్కడే మృతి చెందింది.



మిగతాది 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

▪ ఆరా మస్తాన్ రెండోసారి విచారణ

# మా అయ్య మొగోడు..
# తెలంగాణ తెచ్చిన మొనగాడు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

# రేవంత్ మెరిట్ కోటా సిఎం కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండుసున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు. కట్టే, కొట్టే, తెచ్చే అనేది మీ కుటుంబానికి వర్తిస్తుందంటూ కేటీఆర్‌కు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మీరు వంచించ లేదా? అని కేటిఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమకారుడి అవతారం ఎత్తి, పిట్ట కథలు కట్టి, సీఎం పదవిని అధికారాన్ని చేపట్టి.. రాష్ట్రాన్ని అప్పుల చేసి మీ కుటుంబానికి సంపద తెచ్చారని విమర్శించారు. హైడ్రా చేస్తున్న పనుల పట్ల హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాలాలను కబ్జాలు చేసి ఇళ్ళు నిర్మించారని.. దాంతో వానాకాలం వస్తే ఇళ్లనీ మునిగి ప్రజలకు ఆస్తి నష్టం వాటిల్ల లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలనీలు, పార్కులను కబ్జాలు చేసి దండుపాళ్యం ముఠాలా దోచుకున్నారని మండిపడ్డారు. మీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని హెచ్చరించారు. ప్రజల కోసం హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇళ్ళు ప్రజలకు ఇచ్చారా..? అని కేటీఆర్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం అంటే నగదు ఇవ్వడం కాదని.. మహిళలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ద్వారా కోటి మంది మహిళలు కోటీశ్వరులు అవుతారని కేటీఆర్‌కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

# కనీవినీ ఎరుగని రీతిలో
# సమ్మక్క సారలమ్మమహా జాతర

మొదటిపేజీ తరువాయి

వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్దాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు.గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మద్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

మొదటిపేజీ తరువాయి

అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

## 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

మొదటిపేజీ తరువాయి

అడ్డువెళ్లిన కూతురును కూడా మంటల్లోకి తోయగా ఆమె తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. నల్గొండ జిల్లా హుజురాబాద్‌కు చెందిన దంపతులు వెంకటేశ్, త్రివేణి నల్లకుంటలో నివాసం ఉంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. అయితే ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను వెంకటేశ్ తరచూ అనుమానిస్తుండే వాడు. ఈ విషయంపై భార్యను తీవ్రంగా వేధించేవాడు. వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తాజాగా భర్త వేధింపులు తాళలేక భార్య త్రివేణి పుట్టింటికి వెళ్లింది. దీంతో అక్కడికి వెళ్లిన వెంకటేశ్.. తాను మారానని, ఇకపై బాగా చూసుకుంటానంటూ నమ్మించి త్రివేణిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అయితే తీసుకొచ్చిన కొద్దిరోజులకే ఆమెను అతి దారుణంగా చంపేశాడు. ఎప్పటిలాగే అనుమానంతో భార్యతో గొడవకు దిగి విచక్షణ మరిచి ఆమెపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా త్రివేణిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు.
అడ్డుకున్న కూతురినీ మంటల్లో తోసేసిన వెంకటేశ్ అక్కడి నుంచి పరారయ్యాడు. అరుపులు, కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసి ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే త్రివేణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూతురు స్వల్పగాయాలతో బయటపడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. కేవలం 12 గంటల్లోనే వెంకటేశ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . బాగా చూసుకుంటానని నమ్మించి తమ కుమార్తెను ఇలా దారుణంగా చంపేశాడంటూ త్రివేణి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అనుమానంతో భార్యను హత్య చేసి భర్త జైలు పాలవడంతో.. ఇద్దరు చిన్నారులు అనాధలుగా మిగిలిపోయారు. తల్లి కోసం చిన్నారులు విలపిస్తున్న తీరు అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్టాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించు కున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన పక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు.ఈ కేసులో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తోండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# వర్గల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన కనకరాజు



**వర్గల్ డిసెంబర్ 26, కరపత్రం ప్రతినిధి**

వర్గల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిబీవర్గల్ మండలంలోని గౌరారం గ్రామ సర్పంచ్ కనకరాజు వర్గల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కొంపల్లిలోని వంటేరు ప్రతాప్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వర్గల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన కనకరాజును పాలకవర్గాన్ని అభినందిస్తూ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్కు గురై తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు కెసిఆర్ పై రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషను యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు చేకూరుతున్నారని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిని స్థాయిని మరిచిపోయి గల్లీ లీడర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు గజ్వేల్ నియోజకవర్గం లో అత్యధికంగా రెండు స్థానాలలో టిఆర్ఎస్ సర్పంచులు మేజర్ గ్రామపంచాయతీలను సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ కైవసం చేసుకుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు లేక పరిస్థితి దయనీయంగా మారిందని కెసిఆర్ రైతులను రాజు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతులను బిచ్చగాళు చేసే విధంగా పరిపాలన నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు ఇప్పటివరకు రైతులకు రైతుబంధు ఈ దఫా ఇవ్వలేదని తెలిపారు అంతేకాకుండా రైతులకు కరెంటు ఇవ్వడంలో యూరియా సరఫరా చేయడంలో విత్తనాలు సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు, యూరియా సరఫరాకు ఆప్ తీసుకోవడం చాలా దారుణం అన్నారు చాలామంది రైతులకు స్మార్ట్ ఫోన్లు ఉండవని యాప్ ఎలా ఉపయోగించాలో వారికి తెలియదని రైతుల పట్ల తొలి లేకుండా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చాలా దారుణమని మండిపడ్డారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో

వర్గల్ మండలం వైస్ ఎంపీపీల మాజీ ప్రెసిడెంట్ కడపల బాల్రెడ్డి,మాజీ సర్పంచ్ మధుసూదహన్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి కొండల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,వార్డు మెంబర్లు ఎమ్ అశోక్,డి. అశోక్, రజిత, బాలమని,,కరుణాకర్ గౌడ్, యాదగిరి, శేఖర్, నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్,చంద్రంగౌడ్, అశోక్, పర్వతాలు, మైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు గౌడ్ భాస్కర్ గౌడ్, వీరేశం, రామచంద్రం, లక్ష్మారెడ్డి, రామకృష్ణ, కనకయ్య, కనకరాజు, భాస్కర్, వెంకట్ గౌడ్, మనోహర్ గౌడ్, నవీన్ రెడ్డి, నవీన్ గౌడ్, రామ్ రెడ్డి, యశ్వంత్, సాయి, గణేష్, రవీందర్ రెడ్డి, చందు రెడ్డి, నందు రెడ్డి, వంశీ, బున్ని అజయ్, హుస్సేన్, ప్రశాంత్ గౌడ్, బాలు, బాలకృష్ణారెడ్డి, చైతు గౌడ్,

# కవి జోగు అంజయ్య మాతృమూర్తి మృతి - పరమర్శించిన కవులు కళాకారులు

**కరపత్రం ప్రతినిధి జనగామ, డిసెంబరు 26**





జరసం వ్యవస్థాపకుల్లో ఒకరు, కవి జోగు అంజయ్య మాతృమూర్తి, వడ్డిచర్ల గ్రామ మొదటి సర్పంచ్ జోగు రాజయ్య సతీమణి జోగు రాజమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం లింగాలఘనపురం మండలం వడ్డిచర్ల గ్రామంలో అంజయ్యను కవులు కళాకారులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాజమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక భాగస్వామ్య సాహితి సంస్థలు జి.వై.గిరి పౌండేషన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరా చారి, అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సోమనర్సింహచారి, వర్కింగ్ కమిటీ మెంబర్ తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవానికి స్వాగతం పలికిన ఎన్ సీ రాజమౌళి

**గజ్వేల్ డిసెంబర్ 26, కరపత్రం ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నుండి పురవీధుల మీదుగా అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా పుష్ప రథోత్సవానికి ఘన స్వాగతం పలికిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములకు భక్తులకు అరటి పనులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవం వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, అయ్యప్ప దేవాలయం కమిటి అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి రవీందర్ స్వామి, కోశాధికారి నారాయణ రెడ్డి,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, గంగిశెట్టి ఉమేష్,ఆంజనేయులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్..మీ అర్ధరహిత విమర్శలను ప్రజలు క్షమించరు





» గజ్వేల్ కార్యకర్తల కృషితో ఫాంహౌజ్ కే కేసీఆర్ పరిమితం
» కెసిఆర్ వ్యంగ్య విమర్శలకు హద్దు అదుపు లేకుండా పోతోంది
» సీఎం రేవంత్ రెడ్డి పాలనకు రాష్ట్రంలో చక్కటి స్పందన
» కాంగ్రెస్ ప్రజా రంజక పాలనతో పేదలు సంతోషం
» రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి,పొన్నం ప్రభాకర్





**గజ్వేల్ డిసెంబర్ 26, కరపత్రం ప్రతినిధి**

మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న వ్యంగ్య విమర్శలను ప్రజలు క్షమించరని, అర్ధరహిత విమర్శలకు కూడా హద్దంటూ ఉండాలని రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అంక్షా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా రంజక పాలనతో చక్కటి ఫలితాలు రాగా, గుబులు పుట్టిన కేసీఆర్ ఫాం హౌజ్ వీడినట్లు ఎద్దేవా చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో లక్షకుపైగా ఓట్లు సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు కెసిఆర్ ను నైతికంగా ఓడించినట్లు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని దరిద్రపు భాషను ప్రవేశపెట్టిన కేసీఆర్ ఇంకా తన పద్ధతి మార్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చారిత్రాత్మక పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో చక్కటి ఫలితాలు రాగా, అదే స్ఫూర్తితో గజ్వేల్ లో ఎంపిటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కష్టంతోనే 92 సర్పంచ్ స్థానాలను గెలుచుకోగా, త్వరలోనే గజ్వేల్ సర్పంచులను సీఎం రేవంత్ రెడ్డితో కలిపిస్తానని హామీ ఇచ్చారు. క్రమశిక్షణ కలిగిన గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం కష్టపడగా, సమిష్టి కృషితో కెసిఆర్ ను ఎదుర్కొంటుండడం హర్షనీయమని అన్నారు. అయితే సిద్దిపేట జిల్లాతో పాటు గజ్వేల్ ప్రాంతానికి కావాల్సిన అభివృద్ధి పనులు, నిధుల మంజూరి అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తేగా, అదనపు ఇండ్లు, సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనుల మంజూరీకి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ల పాత్ర ఎంతో ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో మంచి ఫలితాలు వస్తుండగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను గెలిపించి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కూర్చుండబెట్టే బాధ్యత పార్టీ శ్రేణులు తీసుకోవాలని అన్నారు. కష్టపడే తత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలిగి ఉండడం ఆయన అదృష్టమని వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి అధ్యక్షత వహించగా, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, భూం రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, వెంకటేష్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, సుఖేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు: సింగపురం ఇందిరా

**కరపత్రం ప్రతినిధి జనగాం జిల్లా**



ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా. యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అన్నారు.

# ఘనంగా ఇందుర్తి లో సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**- నేటితో భారత గడ్డపై సిపిఐ కి 100 ఏళ్ళు**
**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి**

**చిగురుమామిడి మండలం, డిసెంబర్ 26,కరపత్రం ప్రతినిధి**



సీపీఐ 100 శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు మాజీ జెడ్పిటిసి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన కొట్లాడేది ఎర్రజెండా ఒక్కటేనని త్వరలో జరగబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఐ పార్టీకి మండలంలో పూర్వ వైభవం తీసుకరావడం జరుగుతుందని పేదలకు సంక్షేమ పథకాలు అందేంతవరకు సీపీఐ పార్టీ పేద ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. అనంతరం ఇందుర్తి గ్రామంలో సీపీఐ జెండా నీ సర్పంచ్ అభ్యర్థి కూన లెనిన్ ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి ఉస్మాన్ పాషా, గ్రామ శాఖ సహాయ కార్యదర్శులు బందెల శ్రీనివాస్ , మరియు అందె సంపత్ కుమార్. సీనియర్ కామ్రేడ్స్ అందె దుర్గయ్య, పోతర వేణి కొమురయ్య, ముఖర బిక్షపతి , జంగా నరసయ్య, అందె బాలయ్య, అందె పుల్లయ్య, బందెల మల్లవ్వ, కున భాస్కర్, ఉపసర్పంచ్ చింతపుల అనిల్ కుమార్, వార్డు సభ్యులు అందె తిరుపతి, బింగి విజయ కుమారస్వామి , కముటం అనిల్, తోట లావణ్య సంతోష్ , నరేష్ , మాజీ వార్డు సభ్యులు సీనియర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది. అనంతరం ఇందుర్తిలో ఇటీవల గెలుపొందిన వార్డు సభ్యులను ఉప సర్పంచి నీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి గారి జయంతి వేడుకలు

## - కావేరీ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు




**గుడ్ల పోచంపల్లి (మేడ్చల్) డిసెంబర్ కరపత్రం ప్రతినిధి**



భారత మాజీ ప్రధానమంత్రి, అజాతశత్రువు, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి గారి జయంతి వేడుకలను ఈరోజు భారతీయ జనతా పార్టీ గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గుండ్లపోచంపల్లి డివిజన్ కార్యాలయం సమీపాన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

?ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర బీజేపీ నాయకులు విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటల్ జీ భారత రాజకీయాల్లో ఒక ధృవతార అని కొనియాడారు. “దేశం కోసం జీవించి, దేశం కోసం ఆలోచించిన మహనీయుడు వాజపేయి. ఆయన హయాంలో జరిగిన పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, మరియు గ్రామీణ రోడ్ల అభివృద్ధి భారతదేశ గమనాన్ని మార్చివేశాయి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, ప్రధానకార్యదర్శులు జైతులా కృష్ణ, చింతలపూడి రామారావు, బీజేపీ నాయకులు మాలిగే అశోక్, చెంచల సురేష్, మహేష్, సుంకు నవీన్, బట్టికడి నవనీత, యాదగిరి, మహేష్,అభిలాష్,శాంతన్ రెడ్డి, సుహాసిని, ఆంజనేయులు,విమాలేష్ పాండే, శ్రవణ్, భారత్, శివ, శ్రీనివాస్ గౌడ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాపక్షం గ్రామాభివృద్దే ధ్యేయం

## - తంగేళ్ల వెంకటేశం మందోళ్లగూడెం గ్రామ బీజేపీ సర్పంచ్

**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 26**
**రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**




మందోళ్లగూడెం గ్రామ సర్పంచుగా గెలిపించిన మందోళ్లగూడెం గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని నూతన సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం అన్నారు. నిరంతరం ప్రజపక్షమే తన ఆశయమని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాల ఫలితంగానే నేడు సర్పంచ్ పదవి లభించిందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చూపిన బాటలో పయనిస్తూ వారు చేసిన అభివృద్ధిని కొనసాగిస్తానని అన్నారు. తన హయాంలో మందోళ్లగూడెం పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి పథకం ను అర్హులైన వారికి అందించడమే నా ప్రధాన ధ్యేయమని అన్నారు.నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. మందోళ్లగూడెం గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేస్తాను. గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకొచ్చేలా,ఉప సర్పంచ్,వార్డ్ నెంబర్ ల తో కలిసి సమన్వయంతో పని చేస్తాను అని తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, త్రాగునీరు, రోడ్లు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు న్యాయం అందే విధంగా తన సేవలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ ఎన్నిక మందోళ్లగూడెం గ్రామంలో ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు ప్రజలు, యూవకులు అభిప్రాయపడ్డారు అని అన్నారు

కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం డిసెంబర్ 27 2025

# యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కార్యాలయంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

**- దేశ ఆర్థిక పునాది శిల్పికి కన్నీటి నివాళులు**
**- మచ్చలేని మనిషి.. క్రమశిక్షణకు మారుపేరు.. సిద్ధాంతాలకు ప్రతిరూపం**



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 26**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో ఉన్న యువజన కాంగ్రెస్ మండల కార్యాలయంలో, భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త, దేశాభివ ృద్ధికి అంకితమైన నాయకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో అత్యంత గౌరవప్రదంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.
ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపాలు వెలిగించి, రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమం మొత్తం భావోద్వేగపూరితంగా సాగి, నాయకుడి సేవలను స్మరించుకునే వేదికగా నిలిచింది.
దేశం ఒక గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది
ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి దొరికిన అరుదైన నాయకుడని, ఆయన మచ్చలేని వ్యక్తిత్వం, నిజాయితీ, నిబద్ధత దేశ రాజకీయాలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా పనిచేసిన నేతగా మన్మోహన్ సింగ్ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.
మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. ముఖ్యంగా 1991లో దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ భవిష్యత్తును మార్చేశాయని తెలిపారు. ఆర్థిక స్వేఛ్ఛ, పారిశ్రామిక అభివ ృద్ధి, విదేశీ పెట్టుబడులకు మార్గం కల్పించడం వంటి నిర?యాలు దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో నిలబెట్టాయని అన్నారు.
2004%--%2014: చట్టాల ద్వారా సామాజిక విప్లవం
2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ మన్మోహన్ సింగ్, దేశ పాలనలో చట్టాల ద్వారా సామాజిక మార్పును తీసుకొచ్చిన నాయకుడని యూత్ కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.
ఆయన హయాంలో తీసుకొచ్చిన చట్టాలు దేశ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా
సమాచార హక్కు చట్టం (ఆర్ టీ ఐ) ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై ప్రశ్నించే హక్కు కల్పించారని,
విద్యా హక్కు చట్టం ద్వారా పేద పిల్లలకు విద్య హక్కును చట్టబద్ధం చేశారని,
ఆహార భద్రత చట్టం ద్వారా కోట్లాది మంది పేదలకు భోజన భద్రత కల్పించారని,
జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజైరేగా) ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించారని,
లోక్‌పాల్ బిల్లు ద్వారా అవినీతి నిర్మూలనకు పునాది వేశారని తెలిపారు.
ఇలాంటి చట్టాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఇవన్నీ ఒక మేధావి ప్రధాని ఆలోచనల ఫలితమని పేర్కొన్నారు.
క్రమశిక్షణకు, మౌనమైన పనితనానికి ప్రతీక
డాక్టర్ మన్మోహన్ సింగ్ రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వమని, మాటలకన్నా పనికి ప్రాధాన్యం ఇచ్చిన నేతగా ఆయన నిలిచిపోయారని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. నమ్మిన సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించిన గొప్ప మనిషి అని, పదవులు ఉన్నా అహంకారం లేని వ్యక్తిగా ప్రజల హ ృదయాల్లో నిలిచారని తెలిపారు.
దేశానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని, రానున్న తరాలకు ఆయన జీవితం ఒక మార్గదర్శకమని యువ నాయకులు పేర్కొన్నారు.
యువజన కాంగ్రెస్ మండల కమిటీ సమీక్ష సమావేశం
నివాళులర్పణ అనంతరం యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, వార్డు మెంబర్లుగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. యువతపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ధన్యవాదాలు తెలియజేశారు.
పల్లెల అభివ ృద్ధికి సరైన ప్రణాళికతో ముందుకెళ్లే యువ నాయకత్వాన్ని ప్రజలు ప్రోత్సహించారని, ఇది ప్రజాస్వామ్యానికి శుభసూచకమని పేర్కొన్నారు. గ్రామాల అభివ ృద్ధి, మౌలిక వసతులు, యువత ఉపాధి, విద్య వంటి అంశాలపై యువ ప్రజాప్రతినిధులు ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సూచించారు.
రానున్న ఎన్నికల్లో యువతకే అవకాశం ఇవ్వాలి
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు ఇదే పంథాలో యువతను గెలిపించాలని కోరారు. యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా నూతన ఆలోచనలు, పారదర్శక పాలన సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువ నాయకత్వానికి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.
పాల్గొన్న నాయకులు
ఈ కార్యక్రమంలో
జిల్లా ప్రధాన కార్యదర్శులు పార్లపల్లి నాగరాజు,
దొడ్డే సంధ్యా నవీన్,
జిల్లా కార్యదర్శి సజ్జద్ మహమ్మద్,
నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, రోమాల రాజ్ కుమార్,
మండల ఉపాధ్యక్షులు దేవనూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్,
మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్,
యువజన నాయకులు సూర్య, సాయి తేజ, శశి, భగవాన్
తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
మొత్తంగా ఈ కార్యక్రమం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను స్మరించుకునే వేదికగా, యువతలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించే సమావేశంగా నిలిచింది.
7

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తులకు ఇబ్బందులు

**- క్యూలైన్లు అస్తవ్యస్తం.. బారులు తీరిన భక్తులు**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు. రాజన్నను దర్శించుకున్న భక్తులు అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం, బోనాలు చెల్లించడం అనవాయితీ. ఈక్రమంలో శుక్రవారం వేకువజామున నుండే వేలాది సంఖ్యలో భక్తులు బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు వేలాదిగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడం, సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులు బోనాలతో తరలివచ్చి గంటల కొద్ది క్యూలైన్లలో వేచి ఉన్నప్పటికీ అమ్మవారి దర్శన భాగ్యం కలగడం లేదని, చివరికి బయట నుండే అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని వెళ్ళామని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వాపోయారు. ఇది చాలదు అన్నట్లు క్యూలైన్లలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఒకానొక సమయంలో తోపులాట జరిగింది. అయితే వీఐపీ, ప్రముఖుల దర్శనాలపై ఆలయ అధికారులు చూపిన చొరవ, సామాన్య భక్తులపై చూపడం లేదని మహిళా భక్తులు వాపోయారు. దీంతో మహిళా తల్లులకు, చంటిపిల్లలకు, వ ృద్ధులకు, దివ్యాంగులకు ఇబ్బందులు తప్ప లేదు. ప్రణాళిక లేని పనులు, క్యూలైన్లు సక్రమంగా లేకపోవడం తమ పాలిట శాపంగా మారినట్లు పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- భక్తుల రద్దీపై ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వరాలయం తో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు వెళ్లే భక్తులు ముందుగా రాజన్నను దర్శించుకునేందుకు రావడం, సెలవు దినాలు కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై శుక్రవారం ఆలయ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్లో వారికి త్రాగునీరు, కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు, భక్తులు విడిది చేసేందుకు చలువ పందిర్లు, క్యూలైన్ల నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని, శానిటేషన్ పరంగా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తుల రద్దీని బట్టి వారికి త్వరత్వరగా దర్శనమయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని, బద్ది పోచమ్మ ఆలయంలో కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డిఈ మధు రఘునందన్, ఏఈఓలు గోవిందుల అశోక్ కుమార్, జయకుమారి, విజయ్ కుమార్, పురాణం వంశీక ృష?, తదితరులున్నారు.

# దుఃఖంలోనూ మానవత్వం..!

- నేత్రదానంతో ఇద్దరికి చూపు
- సూార్తిగా నిలిచిన కుటుంబం
- అభినందించిన సదాశయ ఫౌండేషన్, తెలంగాణ మహిళా మిత్ర





**కరపత్రం ప్రతినిధి ఎన్టీపీసీ (జ్యోతినగర్) డిసెంబర్ 26:**
పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని అన్నపూర? కాలనీకి చెందిన దాసరి మల్లమ్మ (62) అనారోగ్యంతో శుక్రవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మ ృతి చెందింది. కుటుంబానికి ఆధారమైన ఆమె మ ృతితో విషాదంలో కుటుంబం మునిగినప్పటికీ, మానవత్వాన్ని చాటుతూ ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు వెలుగులు పంచారు. తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సూచన మేరకు.. మ ృతురాలి బంధువులు కత్తెరమల్ల రమేష్, గోసిక శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో మల్లమ్మ భర్త రాంచందర్, కొడుకు, కోడలు పద్మారావు కావ్య, కూతుళ్లు, అల్లుళ్లు సువర? గోపాల్, మాధవి రాజు, సుష్మా కుమార్ ఆమె కార్నియాలను దానం చేయడానికి అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మల్లమ్మ కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. దుఃఖ సమయంలోనూ ఉదాత్త మనసుతో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామక ృష?రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, కే.ఎస్. వాసు, భీష్మాచారి, వెద్దీ అనంతరాములు, కవిత, తాడబోయిన రామన్న, శశికళ, తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళతో పాటు మాజీ కార్పొరేటర్లు కత్తెరమల్ల రమేష్, సుజాత, మెడల్ స్కూల్ టీచ్చర్ అరుణ, మ ృతురాలి బంధువు గోసిక శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# రిపేర్ల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకోం

**- న్యూ ఇండియా పార్టీ నాయకులు జెవి రాజు, అశోక్ వేముల**



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 26:**
గోదావరిఖనిలో రిపేర్ల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకోమని న్యూ ఇండియా పార్టీ నాయకులు జెవి రాజు, అశోక్ వేముల హెచ్చరించారు. డిస్ట్రిక్ట్ కోర్టు ఎదురుగా మరో కోర్టు పక్కన అశోక నగర్ వెళ్లే వైపు ఉన్న కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డును మున్సిపల్ వారు ఏదో మరమ్మతుల పేరుతో రోడ్డును పగలగొట్టిన ప్రాంతాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డును పగలగొట్టి ఇప్పటికి చాలా రోజుల గడుస్తున్నా ఇంకా మరమ్మతులు పూర్తి కాలేదన్నారు. గతంలో ఇదే ప్లేస్ లో అనేక మార్లు రిపేర్లు చేసినప్పటికి అది రిపేర్ కాకపోవడం అంటే మునిసిపల్ ఇంజనీర్ల పనితనం సరిగలేకపోవడమే అవుతుందన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కొత్తగా వేసిన రోడ్డును ఎవరు డ్యామేజ్ చేసిన లక్ష రూపాయల ఫైన్ వేస్తామని ప్రజలను హెచ్చరింవారని, మరి నేడు మున్సిపల్ డ్యామేజ్ చేస్తే వీరికి ఎంత ఫైన్ వేసి రికవరీ చేశారని వారు ప్రశ్నించారు. ప్రజలకో రుల్ అధికారులకో రూల్ కాదన్న విషయం మీరు గుర్తు ఏరగాలని, ఇదే విషయమై మున్సిపల్ గవర్నమెంట్ లో సమాచార హక్కు చట్టంపై ప్లేసులో ఎన్నిమార్లు రిపేర్ల కోసం రోడ్లను పగలగొట్టారు.. ఎంత ధనం వెచ్చించారు.. ఏఏ ఇంజనీర్ల ఆధ్వర్యంలో ఆ పనుల పర్యవేక్షణ జరిగిందనే విషయాలను అడిగినా.. ఇప్పటివరకు మున్సిపల్ ఆఫీస్ నుంచి సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. అలాగే ఇన్చార్జి జెసికి కూడా నేను ఊర్లో ఉన్న కొన్ని సమస్యల మీద వాట్సాప్ లో వారి ద ృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఇటు మునిసిపల్ సిబ్బంది గాని మున్సిపల్ ఇన్చార్జిగా ఉన్న జెసి గానీ ఏ విధంగా కూడా స్పందించకపోవడం శోచనీయం అన్నారు. ప్రజలు అంటే, ప్రజల సమస్యలు అంటే వారు లెక్క చేయకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**- దర్శనానికి మూడు గంటల సమయం**
**- కోడె మొక్కులు చెల్లించి.. స్వామిని దర్శించుకున్న భక్తులు**





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ భారీగా నెలకొంది. వరుసగా క్రిస్మస్ సెలవులతో పాటు శనివారం, ఆదివారం కలిసి రావడంతో భక్తులు పోటెత్తారు. మేడారంసమ్మక్క సారలమ్మను దర్శించుకునే భక్తులు ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ.. శుక్రవారం తెల్లవారుజాము నుండే భక్తులు తలనీలాలు సమర్పించి,పుణ్య స్నానాలు ఆచరించి కోడె మొక్కు చెల్లింపుకై గంటల కొద్ది కోడెల క్యూ లైన్ లో నిల్చోని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ధర్మ దర్శనం, శీఘ్రదర్శనం, స్పెషల్ దర్శనం, క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి. దాదాపు 70 వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు.